RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
# హైదరాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
hyderabadestate.co.in
సంపుటి -4 సంచిక -3 03 గురువారం సెప్టెంబర్ 2026 ఎడిటర్ లక్ష్మి నారాయణ




పేజీలు - 6 వెల రూ 5 /--

## చంద్రబాబు అపర భగీరథుడు -: పట్టాభి

రాష్ట్రంలో నిజమైన భగీరథ ప్రయత్నం జరుగుతోందన్న పట్టాభి
గోదావరి-కృష్ణా అనుసంధానాలతో ఏపీ సస్యశ్యామలం కాబోతోందని వ్యాఖ్య
వైసీపీ నేతలు క్రెడిట్ చోరీ డిజార్డర్‌తో బాధపడుతున్నారని ఎద్దేవా



రామమందిర ట్రస్టులో కీలక మార్పులు..

## ముగ్గురు కొత్త సభ్యుల నియామకం

అయోధ్య రామమందిర ట్రస్టులోకి కొత్త సభ్యులు
విరాళాల అవకతవకల ఆరోపణల నేపథ్యంలో
పరిపాలన పునర్వ్యవస్థీకరణ
చివరి దశకు చేరుకున్న ట్రస్టు తొలి సీఈఓ నియామకం ప్రక్రియ
ఆలయ నిర్వహణ, ఆర్థిక వ్యవహారాల కోసం సీఈఓ పోస్టు ఏర్పాటు



ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు..

## ఇది చంద్రబాబు విజన్

మంత్రి నిమ్మల



ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కలను సాకారం చేస్తూ గోదావరి జలాలు ఈ ప్రాంతాన్ని తాకాయని, ఇది ముఖ్యమంత్రి, అపర భగీరథుడు చంద్రబాబు దార్శనికత వల్లే సాధ్యమైందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కొనియాడారు. పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ ద్వారా ఉత్తరాంధ్రకు నీరు చేరడం రాష్ట్ర జలవనరుల చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయమని ఆయన అభివర్ణించారు. బుధవారం అనకాపల్లి జిల్లా పాయకరావుపేట వద్ద సీఎం చంద్రబాబు గోదావరి జలాలకు హారతి పట్టడం తెలిసిందే.



వైఎస్సార్ 17వ వర్ధంతి..

## ఇడుపులపాయలో జగన్ నివాళి

తండ్రి సమాధి వద్ద అంజలి ఘటించిన వైఎస్ జగన్
కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ విజయమ్మ, భారతి, కుటుంబ సభ్యులు
వైఎస్సార్‌ను స్మరించుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు నివాళు లర్పించారు. ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద ఆయన తనయుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అంజలి ఘటించారు. తన తల్లి వైఎస్ విజయమ్మ, భార్య భారతి, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.



## ఉత్తరాంధ్రను ముద్దాడిన గోదారమ్మ..

పాయకరావుపేట వద్ద జలహారతి పట్టిన సీఎం చంద్రబాబు

పోలవరం ఎడమ కాలువ ద్వారా ఉత్తరాంధ్రకు చేరిన గోదావరి జలాలు
పాయకరావుపేట వద్ద నీటికి సాష్టాంగ నమస్కారం చేసిన సీఎం చంద్రబాబు
తొలి దశలో 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 5 లక్షల మందికి తాగునీరు
పలు నదులు, కొండలను దాటుతూ నిర్మించిన కాలువ ఒక ఇంజనీరింగ్ అద్భుతం

ఉత్తరాంధ్ర దశాబ్దాల కల సాకారమైంది. పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ ద్వారా గోదావరి జలాలు ఉత్తరాంధ్ర నేలను తాకాయి. ఈ చారిత్రక ఘట్టానికి అనకాపల్లి జిల్లా పాయకరావుపేట వేదికైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు గోదావరి జలాలకు జలహారతి ఇచ్చి, పవిత్ర జలాలను శిరస్సున చల్లుకున్నారు. అనంతరం నేలపై సాష్టాంగ ప్రమాణం ఆచరించి, ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరిన క్షణాన తన కృతజ్ఞతను చాటుకున్నారు.

## 'కాంగ్రెస్‌లో కొత్తవాళ్ల పెత్తనాన్ని సహించబోను"..

-రాజ్‌గోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

కాంగ్రెస్‌ను కొందరు కబ్జా చేయాలని చూస్తున్నారన్న రాజ్‌గోపాల్ రెడ్డి
నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం జరగదని వ్యాఖ్య
వైఎస్సార్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చానని వెల్లడి
'సీఎం.. సీఎం' అంటూ కార్యకర్తల నినాదాలపై కీలక వ్యాఖ్యలు
'ఆ సమయం వస్తే బ్రహ్మదేవుడు కూడా ఆపలేడు' అని వ్యాఖ్య



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కొత్తగా పార్టీలోకి వచ్చిన కొందరు కాంగ్రెస్‌ను కబ్జా చేసి అధికారం చెలాయించాలని చూస్తున్నారని ఆరోపించారు. అలాంటి ప్రయత్నాలను తాను చూస్తూ ఊరుకోబోనని హెచ్చరించారు.

## మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్నాం

బెంగళూరు టన్నెల్ రోడ్డుకు మద్దతివ్వాలని పారిశ్రామికవేత్తలకు పిలుపు

కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ రామాయణంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాముడి కంటే సీతాదేవి పాత్ర ఎంతో గొప్పదని, ఆమె చేసిన త్యాగాలు, ఎదుర్కొన్న కష్టాలు మహిళలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. బుధవారం బెంగళూరులో మహిళా పారిశ్రామికవేత్తల సంఘం నిర్వహించిన 'టుగెదర్ వియ్ గ్రో' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.



# చంద్రబాబు అపర భగీరథుడు:

ఆంధ్రప్రదేశ్‌లో నదుల అనుసంధానం, సాగునీటి ప్రాజెక్టుల పునరుద్ధరణతో నిజమైన భగీరథ ప్రయత్నం జరుగుతోందని ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి కొనియాడారు. వెలిగొండ ప్రాజెక్టు తొలిదశను ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే ప్రారంభించారని... పోలవరం కాలువను కూడా ప్రారంభించబోతున్నారని వెల్లడించారు. ఈ చారిత్రాత్మక ఘట్టాలతో రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొందని, గోదావరి-కృష్ణా నదుల అనుసంధానంతో ఏపీ సస్యశ్యామలం కాబోతోందని హర్షం వ్యక్తం చేశారు.దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా కూటమి ప్రభుత్వం ప్రాజెక్టుల క్యాలెండర్‌ను విడుదల చేసిందని, అందులో కేటాయించిన 36 ప్రాజెక్టుల్లో ఏకంగా 14 ప్రాజెక్టులు రాయలసీమ ప్రాంతానికే చెందడం సీమ పట్ల చంద్రబాబుకు ఉన్న అంకితభావానికి నిదర్శనమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష వైసీపీపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.గత ఐదేళ్ల పాలనలో జగన్ రాయలసీమ ప్రాజెక్టులకు కనీసం రూ.2,000 కోట్లు కూడా ఖర్చు చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. కుప్పంకు నీళ్లిచ్చామని చెప్పి ట్యాంకర్లతో నీటిని తెచ్చి డ్రామాలు ఆడారని.. కానీ చంద్రబాబు మాత్రమే నిజంగా కుప్పంకు నీటిని తీసుకెళ్లారని గుర్తుచేశారు. అన్నమయ్య ప్రాజెక్టు గేట్లకు గ్రీజ్ కూడా పూయలేని చేతకానితనంతో నాటి ప్రభుత్వం విపత్తును కొనితెచ్చిందని విమర్శించారు. టీబీ డ్యామ్ గేట్లను యుద్ధప్రాతిపదికన మార్చి నీటి నిల్వపై భరోసా కల్పించింది చంద్రబాబు కాదా అని ప్రశ్నించారు.వైసీపీని 'గొడ్డలి పార్టీ'గా అభివర్ణించిన పట్టాభి... వారు క్రెడిట్ చోరీ డిజార్డర్ తో బాధపడుతున్నారని ఎద్దేవా చేశారు. రివర్స్ టెండరింగ్ పేరిట వేల కోట్లు దోచుకుని, పోలవరం డయాఫ్రమ్ వాల్ దెబ్బతినడానికి, పనులు 17 నెలలు నిలిచిపోవడానికి జగనే కారణమని ఆరోపించారు. జగన్ హయాంలో 'జలయజ్ఞం' కాస్త 'ధనయజ్ఞం'గా మారిందని... అనుమతులు లేని రాయలసీమ లిఫ్ట్ పేరుతో మట్టి పనుల కింద వైసీపీ నేత పెద్దిరెడ్డికి రూ.1,000 కోట్లు దోచిపెట్టారని మండిపడ్డారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పనులను చూసి ఓర్వలేకనే వైసీపీ నేతలు కడుపుమంటతో అల్లాడిపోతున్నారని అన్నారు

# ఉత్తరాంధ్రను ముద్దాడిన గోదారమ్మ..

ఓ దశలో కాలువ నుంచి నీరు ప్రవహిస్తుంటే, చంద్రబాబు మెడలోని పచ్చ కండువా తీసి గాల్లో గిరగిరా తిప్పి తన ఆనందం వ్యక్తం చేశారు. చంద్రబాబును చూసి మిగతా నేతలు, రైతులు కూడా తమ కండువాలను గాల్లో ఊపుతూ హర్షం వెలిబుచ్చారు. అంతకుముందు, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు రెగ్యులేటర్ బటన్ నొక్కి ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకంలోకి గోదావరి నీటిని విడుదల చేశారు. పాయకరావుపేట వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు వంగలపూడి అనిత, అచ్చెన్నాయుడు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఎంపీ సీఎం రమేశ్ తదితరులు హాజరయ్యారు. పోలవరం జలాల ప్రయాణం ఒక అద్భుతమైన ఇంజనీరింగ్ విన్యాసం. తూర్పు కనుమలను తొలిచి, ఏలేరు, పంపా, తాండవ, వరాహ, శారద వంటి నదులను దాటుకుంటూ ఈ కాలువను నిర్మించారు. కొన్ని చోట్ల నదుల ప్రవాహానికి ఎగువన అక్విడెక్టులు నిర్మించగా, ఏలేరు నది గర్భం కింద నుంచి సైఫన్ ద్వారా నీటిని తరలించడం ఈ ప్రాజెక్టు ప్రత్యేకత. ఈ కాలువను ఉత్తరాంధ్ర సుజల స్రవంతితో అనుసంధానం చేయడం ద్వారా గోదావరి జలాలు ఉత్తరాంధ్రకు చేరాయి. ఈ ప్రాజెక్టుతో తొలి దశలో అనకాపల్లి, విశాఖ, విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లాల్లోని 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 5.23 లక్షల మందికి తాగునీరు అందనుంది. భవిష్యత్తులో ఉత్తరాంధ్ర వ్యాప్తంగా 8 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది.

# ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు.. ఇది చంద్రబాబు విజన్:

ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కలను సాకారం చేస్తూ గోదావరి జలాలు ఈ ప్రాంతాన్ని తాకాయని, ఇది ముఖ్యమంత్రి, అపర భగీరథుడు చంద్రబాబు దార్శనికత వల్లే సాధ్యమైందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కొనియాడారు. పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ ద్వారా ఉత్తరాంధ్రకు నీరు చేరడం రాష్ట్ర జలవనరుల చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయమని ఆయన అభివర్ణించారు. బుధవారం అనకాపల్లి జిల్లా పాయకరావుపేట వద్ద సీఎం చంద్రబాబు గోదావరి జలాలకు హారతి పట్టడం తెలిసిందే. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో నిమ్మల రామానాయుడు మాట్లాడారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి కాకముందే, పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు, పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా ఉత్తరాంధ్రకు నీరందించాలన్న చంద్రబాబు ముందుచూపు వల్లే ఈరోజు ఈ ప్రాంత ప్రజల దాహం తీరుతోందని మంత్రి అన్నారు. "2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, 2026 నాటికి లెఫ్ట్ మెయిన్ కెనాల్ పూర్తి చేస్తామని మాట ఇచ్చాం. ఇచ్చిన మాట ప్రకారం గడువులోగా పూర్తి చేసి ఈ ప్రాంతానికి గోదావరి జలాలను తీసుకొచ్చాం" అని ఆయన స్పష్టం చేశారు. ఈ రెండేళ్ల కాలంలోనే ఏలేరు, పంప, తాండవ, శారద, వరాహ వంటి ఐదు ప్రధాన నదులను, తొమ్మిది జాతీయ రహదారులను దాటుతూ కెనాల్ నిర్మాణంలో ఉన్న క్లిష్టమైన పనులను పూర్తి చేశామని తెలిపారు. కొమ్మరిలోవ వద్ద 100 మీటర్ల లోతైన కొండను తవ్వి కాలువను తీసుకురావడం తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వంపై మంత్రి నిమ్మల తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మంచి చేసే కూటమి ప్రభుత్వానికి, రాష్ట్రాన్ని ముంచేసిన "గొడ్డలి పార్టీ"కి మధ్య ఉన్న తేడాను ప్రజలు గమనించాలని కోరుతూ మూడు కీలక విషయాలను ప్రస్తావించారు. "మొదటిది, గత ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం లెఫ్ట్ మెయిన్ కెనాల్‌పై కనీసం ఒక్క తట్ట మట్టి పని చేయలేదు, అరబస్తా సిమెంట్ వాడలేదు, ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. అలాంటి పార్టీకి ఉత్తరాంధ్ర గురించి మాట్లాడే హక్కు లేదు" అని ఆరోపించారు. "రెండోది, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ అసెంబ్లీలో పట్టిసీమను 'వట్టిసీమ' అని, పురుషోత్తపట్నం పనికిరాదని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వస్తే ఆ పంపులను పీకేస్తానని హెచ్చరించారు. కానీ ఈరోజు అవే పట్టిసీమ పంపులు కృష్ణా డెల్టా ఆయకట్టును ఆదుకుంటున్నాయి. సూపర్ ఎల్ నినో సంవత్సరంలో కూడా 32 టీఎంసీల నీటిని అందించాం. అదేవిధంగా, ఆయన పీకేస్తానన్న పురుషోత్తపట్నం లిఫ్ట్ ద్వారానే నేడు ఉత్తరాంధ్రకు నీళ్లు వస్తున్నాయి. ఇది చంద్రబాబు ముందుచూపునకు, గొడ్డలి పార్టీ విధ్వంసకర పాలనకు మధ్య ఉన్న తేడా" అని మంత్రి విమర్శించారు. "మూడవది, 2019 నాటికి చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును 72 శాతం పూర్తి చేశారు. ఆయన అధికారంలో కొనసాగి ఉంటే 2021కే ప్రాజెక్ట్ పూర్తయ్యేది. కానీ వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం, డయాఫ్రం వాల్ ధ్వంసం వంటి చర్యల వల్ల ప్రాజెక్టును నాశనం చేశారు. పోలవరం పూర్తయి ఉంటే, ఈ సూపర్ ఎల్ నినో సంవత్సరంలో కూడా గోదావరి నుంచి సముద్రంలో వృథాగా కలిసిన 900 టీఎంసీల వరద నీటిలో కనీసం 300 నుంచి 350 టీఎంసీలను కృష్ణా, రాయలసీమ, ఉత్తరాంధ్రకు తరలించేవాళ్లం" అని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వ అసమర్థత వల్ల తెలుగు జాతి భారీగా నష్టపోయిందని, ఈ ముంచేసే గొడ్డలి పార్టీని ఉత్తరాంధ్ర ప్రజలు తరిమి తరిమి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఖర్గేను అవమానించిన బీజేపీ వైఖరికి నిరసనగా సంగారెడ్డిలో యూత్ కాంగ్రెస్ ధర్నా

సంగారెడ్డి:
కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గారి పట్ల బీజేపీ వ్యవహరించిన తీరును నిరసిస్తూ, విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ప్రయోగించిన ఘటనకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా నైతిక బాధ్యత వహించి తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డిలో యువజన కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును, విద్యార్థుల హక్కులను అణచివేసే చర్యలను తీవ్రంగా ఖండించారు. విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ఉపయోగించడం అత్యంత బాధాకరమైన ఘటన అని, దీనికి బాధ్యత వహిస్తూ కేంద్ర హోంమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నాలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్, ఉపాధ్యక్షులు రోహిత్, అసెంబ్లీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ రఘురామ్ రెడ్డి, కో-కోఆర్డినేటర్ సాయికృష్ణ, మహేంద్రతో పాటు పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వైఎస్సార్ 17వ వర్ధంతి.. ఇడుపులపాయలో జగన్ నివాళి

ఈ సందర్భంగా వైఎస్సార్ సమాధిని పుష్పగుచ్ఛాలతో అలంకరించి, కుటుంబ సభ్యులు నివాళులర్పించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కూడా ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహానేతను స్మరించుకుంటూ వారు అంజలి ఘటించారు.2004 నుంచి 2009 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన వైఎస్ రాజశేఖరరెడ్డి, 2009 సెప్టెంబర్ 2న 'రచ్చబండ' కార్యక్రమానికి వెళ్తూ నల్లమల అటవీ ప్రాంతంలో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్ వంటి పథకాలతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ఆయన మరణించి 17 ఏళ్లు గడుస్తున్నా, ప్రజలు ఆయన్ను నేటికీ స్మరించుకుంటూనే ఉన్నారు.

# రామమందిర ట్రస్టులో కీలక మార్పులు.. ముగ్గురు కొత్త సభ్యుల నియామకం

అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టులో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. బుధవారం నిర్వహించిన సమావేశంలో ట్రస్టుకు ముగ్గురు కొత్త సభ్యులను నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అదేవిధంగా, ఆలయ నిర్వహణ కోసం తొలిసారిగా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ) నియామకాన్ని కూడా త్వరలోనే పూర్తి చేయనున్నారు.

నూతనంగా నియమితులైన సభ్యుల్లో ఢిల్లీకి చెందిన మహేశ్ భగచంద్కా, అయోధ్యకు చెందిన మదన్ మోహన్ పాండే, షికోహాబాద్ వాసి నిర్మలా యాదవ్ ఉన్నారు. వీరిలో మహేశ్ భగచంద్కా, దివంగత విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) అగ్రనేత అశోక్ సింఘాల్‌కు సమీప బంధువు కావడం గమనార్హం.

ట్రస్టు మాజీ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్, సభ్యుడు అనిల్ మిశ్రా రాజీనామా చేయడం, మరో సభ్యుడు విమలేంద్ర మోహన్ మిశ్రా కన్నుమూయడంతో ఈ ఖాళీలు ఏర్పడ్డాయి. ఈ ఏడాది ఆరంభంలో ఆలయ విరాళాల నిర్వహణలో అవకతవకలు జరిగాయని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో, పరిపాలనలో పారదర్శకత పెంచేందుకు ట్రస్టు పునర్వ్యవస్థీకరణకు పూనుకుంది. ఇందులో భాగంగానే ఈ తాజా నియామకాలు జరిగాయి.ఆలయ దైనందిన కార్యకలాపాలు, ఆర్థిక వ్యవహారాలను మరింత వృత్తిపరంగా నిర్వహించేందుకు తొలిసారిగా సీఈఓ పదవిని అందుబాటులోకి తెచ్చారు. ఈ పోస్టుకు సుమారు 5,500కు పైగా దరఖాస్తులు రాగా, త్రిసభ్య ఎంపిక కమిటీ ముగ్గురి పేర్లను ట్రస్టుకు సిఫార్సు చేసింది. వీరిలో ఒకరిని సీఈఓగా ఎంపిక చేసే ప్రక్రియ ప్రస్తుతం తుది దశలో ఉంది. బహుశా సెప్టెంబరు 3వ తేదీన సీఈఓ పేరును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

# 'కాంగ్రెస్‌లో కొత్తవాళ్ల పెత్తనాన్ని సహించబోను"..

తెలంగాణలో వైఎస్ రాజశేఖర్ రెడ్డికి లక్షలాది మంది అభిమానులు ఉన్నారని రాజ్‌గోపాల్ రెడ్డి అన్నారు. తాము వైఎస్సార్ నిజమైన శిష్యులమని పేర్కొన్నారు. వైఎస్సార్ స్ఫూర్తితోనే తాను రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. రాజకీయాల్లో ఉన్నంత కాలం ఆయన ఆశయాల సాధన కోసం పనిచేస్తానని, వైఎస్సార్‌ను ఎప్పటికీ మరచిపోబోనని అన్నారు.ఎంతమంది కుట్రలు చేసినా, బెదిరింపులకు పాల్పడినా తాను భయపడేది లేదన్నారు. ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్‌ను నమ్ముకున్న నిజమైన కార్యకర్తలకు అన్యాయం జరగకుండా చూస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పెద్ద ఎత్తున 'సీఎం.. సీఎం' అంటూ నినాదాలు చేశారు. దీనిపై స్పందించిన రాజ్‌గోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. 'నన్ను సీఎం.. సీఎం అని పిలుస్తున్నారు. ఆ సమయం గనక వస్తే.. దాన్ని బ్రహ్మదేవుడు కూడా ఆపలేడు' అని అన్నారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను మరోసారి అధికారంలోకి తీసుకొచ్చి 'రాజన్న రాజ్యం' కొనసాగిస్తామని రాజ్‌గోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

# మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్నాం

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీని ఆయన ఉదాహరణగా చూపారు. ఇందిరా గాంధీ మరణం, భర్త రాజీవ్ గాంధీ హత్య వంటి ఎన్నో విషాదాలను ఎదుర్కొని ఆమె పార్టీని నడిపించారని గుర్తుచేశారు. రెండుసార్లు ప్రధాని అయ్యే అవకాశం వచ్చినా, ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్‌కు ఆ పదవిని ఇచ్చారని, ఇది మహిళల త్యాగనిరతికి నిదర్శనమని చెప్పారు. సవాళ్లను అధిగమించి వ్యాపారాలు నిర్మించిన మహిళా పారిశ్రామికవేత్తలు సమాజానికి ఆదర్శమని కొనియాడారు.గ్రామ పంచాయతీల నుంచి పార్లమెంటు వరకు మహిళల నాయకత్వం అవసరమని డీకే శివకుమార్ అన్నారు. తమ ప్రభుత్వం మహిళా సాధికారతకు కట్టుబడి ఉందని, ఇందులో భాగంగానే ఐదు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. 'శక్తి' పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, 'గృహలక్ష్మి' పథకం కింద 1.22 కోట్ల మంది మహిళలకు నెలకు రూ. 2,000 అందిస్తున్నామని వివరించారు.అనంతరం బెంగళూరులో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ప్రతిపాదించిన టన్నెల్ రోడ్డు ప్రాజెక్టు గురించి ప్రస్తావించారు. రాజకీయ కారణాలతో కొందరు ఈ ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్నారని, పారిశ్రామికవేత్తలుగా దీనికి మద్దతుగా గళం విప్పాలని కోరారు. కష్టపడి పనిచేస్తే ఫలితం తప్పక ఉంటుందని, మహిళా పారిశ్రామికవేత్తలు ఆత్మవిశ్వాసం కోల్పోవద్దని సూచించారు. కర్ణాటక అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# ఎస్ఐఆర్‌పై బీఎల్ఓలకు అవగాహన

కోహిర్, సెప్టెంబర్ 2

కోహిర్ మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై బీఎల్ఓలకు మంగళవారం అవగాహన కల్పించారు. మున్సిపల్ కమిషనర్ సి. శశిధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో బీఎల్ఓ సూపర్‌వైజర్ ధనరాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్నికల సంఘం చేపడుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా బీఎల్ఓలు నిర్వహించాల్సిన విధులు, బాధ్యతలను వారికి సమగ్రంగా వివరించారు. ఓటర్ల వివరాల పరిశీలన, జాబితా సవరణకు సంబంధించిన ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.



# గత ప్రభుత్వంలో నోచుకోని అభివృద్ధి పనులకు...
# కాంగ్రెస్ ప్రభుత్వంలో శ్రీకారం...

## సీసీ రోడ్లు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే KR నాగరాజు

హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేందుకు కృషి చేస్తున్నానని వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు అన్నారు.బుధవారం గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ 14వ డివిజన్లోని ఇందిరమ్మ కాలనీలో 90లక్షల విలువ సీసీ రోడ్లు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ...గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతున్నామన్నారు.డివిజన్లలో మిగిలిన పనులకు కూడా దశల వారీగా పనులకు శ్రీకారం చేపడతామన్నారు.రోడ్డు నిర్మాణంతో ఈ ప్రాంతంలో రవాణా సౌకర్యం మెరుగుపడి ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని మేయర్ అన్నారు.డివిజన్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు.స్థానిక మహిళలు బస్సు సౌకర్యం కావాలని ఎమ్మెల్యే గారికి కోరడంతో తక్షణమే అధికారులతో ఫోన్లో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పించారు.అనంతరం దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ అధ్యక్షులు ఇంతియాజ్,మాజీ కార్పొరేటర్ సులోచన



సారయ్య,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు,సీనియర్ నాయకులు స్టాలిన్,సంతోష్,రాజేందర్, భాష, జాయకర్,షజాదీ, రవి,శంకర్,రాజేష్,కుమార్,డివిజన్ ముఖ్య నాయకులు,కార్యకర్తలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మహేశ్వరం పట్టణ కేంద్రంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి
# కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘన నివాళి

**-మహేశ్వరం పట్టణ కేంద్రంలో- దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళి అర్పించిన కాంగ్రెస్ నాయకులు**

హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి సెప్టెంబర్ 02:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండె నిండా అభిమానించే ప్రజల నేత డాక్టర్ యెదుగూరి సందింటి రాజశేఖర రెడ్డి 2009 సంవత్సరం సెప్టెంబర్ రెండో తారీకు రోజు అకాల మరణం చెంది నేటికీ 17 సంవత్సరాలు అయినా ప్రజల గుండె అభిమానము పొందిన ఒక మహానేత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జీవితాంతం సేవ చేసినా మహా నాయకుడని కొనియాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకి ఈశ్వర్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు ఉప్పుగడ్డ గ్రామ సర్పంచ్ రాజు నాయక్, శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, మహేశ్వరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారు గార్ల లాజర్, ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, మహేశ్వరం మండల మైనార్టీ చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్,మహేశ్వరం మండల్ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కప్పుల రాజు, క్రిస్టియన్ మైనారిటీ మండల్ చైర్మన్ బుసన గారి స్వామి, మండల ఉపాధ్యక్షులు బాట రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణ గంటి సుభాష్, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు స్వర్ణ గంటి ఆకాష్, సేవాదళ్ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడు గదగుటి హరికృష్ణ ముదిరాజ్, మహేశ్వరం గ్రామ మాజీ వార్డు సభ్యులు మోదినీ విజయ్ కుమార్, సోషల్ మీడియా మాజీ కోఆర్డినేటర్



ఏపూరి నరసింహ, మహేశ్వరం మండల్ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నడికుడ రాకేష్ ముదిరాజ్, యువజన కాంగ్రెస్ నాయకులు చిక్కిరి శ్రీకాంత్, ముచ్చింతల శ్రీను కురుమ, పినమోని శ్రీకాంత్ ముదిరాజ్ ,సీనియర్ నాయకులు గుర్రం బిక్షపతి, అల్లే శివకుమార్, రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు

# కడియం శ్రీహరికి తెలంగాణ గురించి,
# బిజెపి గురించి మాట్లాడే నైతిక అర్హత లేదు

## -బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు గారులి

హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్

రాష్ట్రంలో,నియోజకవర్గంలో బిజెపి ఎదుగుదల ఓర్వలేని కడియం శ్రీహరి గారు బిజెపిని విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించిన బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,కాంటెస్టెడ్ ఎమ్మెల్యే,మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జీ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న)గారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పార్లమెంట్ లో గట్టిగా వాదించి,తెలంగాణ రాష్ట్ర సాధనలో స్వర్గీయ కేంద్ర మంత్రివర్యులు సుష్మ స్వరాజ్ గారు కీలక పాత్ర పోషించారని, ఏనాడు తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని,తెలంగాణకు మద్దతు తెలపని తెలంగాణ ద్రోహి కడియం శ్రీహరి గారికి బిజెపిని విమర్శించే నైతిక హక్కు లేదని అన్నారు.

నియోజకవర్గం మొత్తం కడియం అంటే కమిట్మెంట్ --- కడియం అంటే డెవలప్మెంట్...1400 కోట్ల రూపాయలతో అభివృధి అని ఫ్లెక్సీలు పెట్టుకొని సెల్ఫ్ డబ్బా కొట్టుకోవడం తప్ప,గ్రామాలలో ఎక్కడ కూడా అభివృధి జరగలేదని,1400 కోట్లు ఎక్కడ,ఎందుకు,ఎలా ఖర్చు చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని,అధికారం కోసం పుటకొక్క పార్టీ మారడం యేన కడియం శ్రీహరి కమిట్మెంట్ అని అన్నారుబిఆర్ఎస్ పార్టీ టికెట్ పై పోటీ చేసి గెలిచి, కేసీఆర్ నీ పొగుడుతూ,కాంగ్రెస్ ను మరియు రేవంత్ రెడ్డి గారిని తిడుతూ,ఎన్నికల ప్రచారం చేసుకొని గెలిచి,మీ కూతురు ఎంపీ అవడం కోసం,ఎంత దిగజారి పోయి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్ళారో మీకే తెలియాలని,ఏ పార్టీ లో ఉన్నా ఆ పార్టీ నాయకులను వెన్నుపోటు పొడవడం కడియం శ్రీహరి గారికి వెన్నతో పెట్టిన విద్య అని,ఈ విషయంలో మాత్రం చాలా కమిట్మెంట్ ఉన్న లీడర్ అని,ఉమ్మడి వరంగల్ జిల్లాలో టాల్ లీడర్ ను అని చెప్పుకునే స్థాయి నుండి అసలు ఏ పార్టీ లీడర్ ఓ కూడా చెప్పుకోలేని పరిస్థితిలో కడియం శ్రీహరి ఉన్నారని అన్నారు.కడియం శ్రీహరి గారు తన కుటుంబ ప్రయోజనాల కోసం పార్టీలు మారడం,గ్రూప్ రాజకీయాలు చేయడం పట్ల సొంత పార్టీ నేతలే బహిరంగంగానే తిడుతున్నారని,నిజంగా నువ్వు కమిట్మెంట్ ఉన్న లీడర్ వే అయితే



రాజీనామా చేసి పోటీ చేయాలని,కడియం శ్రీహరి గారికి తగిన గుణపాఠం చెప్పడానికి నియోజకవర్గ ప్రజలు,సొంత పార్టీ నాయకులే సిద్ధంగా ఉన్నారని వ్యక్తం చేశారు

# ఎస్ఐఆర్ ప్రక్రియలో పారదర్శకతే లక్ష్యం

**"నోటీసుల పరిశీలన, పరిష్కారంలో నిబంధనలు పాటించాలి"**

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి సెప్టెంబర్ 2:- రంగారెడ్డి జిల్లా: ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా జారీ చేసిన నోటీసులపై విచారణ, పరిష్కార ప్రక్రియను ఎలాంటి లోపాలకు తావులేకుండా పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని బండ్లగూడ, హైదర్షాకోట్, శివరాంపల్లి ప్రాంతాల్లో కొనసాగుతున్న నోటీసుల విచారణ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి. నారాయణ రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ఓటర్ల జాబితాలో వివరాల అనుసంధానం జరగని, వ్యత్యాసాలు ఉన్న అంశాలకు సంబంధించిన దరఖాస్తులు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. విచారణకు హాజరైన అభ్యర్థుల వివరాలను నిబంధనల ప్రకారం తనిఖీ చేసి, అవసరమైన ఆధారాలను పూర్తిస్థాయిలో ధృవీకరించిన తర్వాతే తదుపరి చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా జాబితాలో నమోదయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసేందుకు తగినంత సిబ్బందిని అందుబాటులో ఉంచి, ప్రతిరోజూ నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనులు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ నారాయణ రెడ్డి శేరిలింగంపల్లి ప్రాంతంలో కొనసాగుతున్న విచారణ ప్రక్రియను పరిశీలించి, దరఖాస్తులు, అభ్యంతరాల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్లు శ్రీనివాస్, నారాయణ అమిత్, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.




# టీ-సేవ ఆన్‌లైన్ స్కిల్ కేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్, సెప్టెంబర్ 02:
నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించే లక్ష్యంతో తెలంగాణ వ్యాప్తంగా 'టీ-సేవ ఆన్‌లైన్ స్కిల్ కేంద్రాల' ఏర్పాటుకు అర్హత, ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు టీ-సేవ సంస్థ డైరెక్టర్ వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ, మండల, మున్సిపాలిటీ, జిల్లా కేంద్రాలతో పాటు నగరాల్లోని ప్రధాన ప్రాంతాల్లో ఈ కేంద్రాలను నెలకొల్పవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కేంద్రాల ద్వారా స్థానిక ప్రజలకు వివిధ రకాల ఆన్‌లైన్, బ్యాంకింగ్, విద్యా సేవలను అందిస్తూ నిర్వాహకులు గౌరవప్రదమైన స్వయం ఉపాధి పొందవచ్చని వివరించారు.

**కేంద్రాల్లో అందించే ప్రధాన సేవలు:**

బ్యాంకింగ్ ఒ ఆర్థిక సేవలు: నగదు బదిలీ (మనీ ట్రాన్స్‌ఫర్), క్యాష్ డిపాజిట్లు, ఆధార్ ఆధారిత చెల్లింపుల వ్యవస్థ (ఆవుూ), మైక్రో ఏటీఎం సేవలు, కొత్త బ్యాంక్ ఖాతాల ప్రారంభం, వ్యక్తిగత రుణాలు, డిజిటల్ గోల్డ్.

పౌర ఒ ప్రయాణ సేవలు: కొత్త పాన్ కార్డు దరఖాస్తులు, సవరణలు (కరెక్షన్లు), బస్సు, రైలు, విమాన టికెట్ల బుకింగ్, అన్ని రకాల బిల్లుల చెల్లింపులు, కొరియర్ సేవలు.

ఇన్సూరెన్స్: హెల్త్, బైక్, కార్ తదితర బీమా పాలసీలు.

స్కిల్ ఒ ఎడ్యుకేషన్ సేవలు: కేంద్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన 100కు పైగా స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులకు ఆన్‌లైన్ శిక్షణ నమోదు, స్కిల్ టెస్ట్ సర్టిఫికేషన్ నమోదు, అలాగే పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థుల కోసం 100కు పైగా ప్రభుత్వ పరీక్షల మాక్ టెస్ట్‌ల రిజిస్ట్రేషన్ కేంద్రంగా ఇది పనిచేస్తుంది.

ఈ కేంద్రాల ఏర్పాటుకు ఆసక్తి గల అభ్యర్థులు www.tsevaonline.com వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి సమాచారం, వివరాల కోసం 8179955744 నంబరును సంప్రదించాలని కోరారు.

# ఎస్ జి ఎఫ్ ఐ మర్రిగూడ మండల స్థాయి క్రీడోత్సవాలు

**మర్రిగూడ సెప్టెంబర్ 02 (హైదరాబాద్ ఎస్టేట్):**

మర్రిగూడ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి క్రీడ టోర్నమెంట్ బుధవారం ప్రారంభించారు- 2026-27 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ూ+ఖీ×) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆటల పోటీలు అండర్ -14 అండర్-17 విభాగాలలో బాలబాలికలు పాల్గొంటున్నారు మండలంలోని ఏడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు క్రీడా ప్రతిభను చాటేందుకు పోటీపడ్డారు ఈ కార్యక్రమంలో మర్రిగూడ



మండల విద్యాధికారి శారద మర్రిగూడ ఎస్సై బి రాంబాబు హెచ్ఎం రూప్ సింగ్ రవీందర్ రావు మాస బాలరాజు పీడీలు వేదవతి వాసుదేవరావు రామ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

# 420 హామీలపై సమరభేరి
# కాంగ్రెస్ దగా పాలనపై బీఆర్ఎస్ గర్జన

**మునుగోడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు కూసుకుంట్ల. ప్రభాకర్ రెడ్డి**

మర్రిగూడ సెప్టెంబర్ 02 (హైదరాబాద్ ఎస్టేట్):--
మునుగోడు గడ్డ మరోసారి ఉద్యమ గర్జనతో దద్దరిల్లింది 100 కార్లు వందలాది బైకులు వేలాది మంది బీఆర్ఎస్ కార్యకర్తలతో కాంగ్రెస్ ప్రభుత్వ దగా అవినీతి నిరంకుశ పాలన వ్యతిరేకంగా భారీ ధర్నా నిర్వహించారు వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేయకుండా నయవంచనకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ పార్టీ సమరభేరి మోగించింది మునుగోడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజా పాలనలో తెలంగాణ ఉద్యమకారులకు మరియు విద్యార్థులకు యువతకు మహిళలకు తెలంగాణ ప్రజలకు ఎటువంటి న్యాయం జరగలేదని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




# కట్కూరి నరసయ్య పార్థీవ దేహానికి నివాళులు అర్పించిన ఏ వైఎస్ రాష్ట్ర జిల్లా మండల నాయకులు

హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్
ఈరోజు చిట్యాల మండల కేంద్రంలోని రామ్ నగర్ కాలనీకి చెందిన కట్కూరి కుమార్ ,మొగిలి, ఐలయ్య , నరసింహారాములు,మహేందర్ గార్ల తండ్రిగారైన కీ. శే. కట్కూరి నర్సయ్య గారు మరణించినందున అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర మండల నాయకులు పార్థివ దేహానికి పూలమాల పూలు వేసి నివాళులర్పించడం జరిగింది అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ నర్సయ్య ఆత్మకు శాంతి చేకూరాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ మండల అధ్యక్షులు జన్నె యుగేందర్ మండల ఉపాధ్యక్షులు గుర్రపు అశోక్ మండల ప్రధాన కార్యదర్శి పుల్లా ప్రతాప్ మండల ప్రచార కార్యదర్శి, కట్కూరి రాజు మండల నాయకులు గుర్రపు రాజమౌళి గురుకుంట్ల కిరణ్ గుర్రపు శంకర్ తదితరులు పాల్గొన్నారు



# అక్రమ పశువుల తరలింపునకు చెక్

## -ఎస్ఐ సాగర్ పర్యవేక్షణలో పోలీసుల తనిఖీలు.. ముగ్గురికి రిమాండ్

## -ఇరుకైన స్థితిలో నాలుగు ఆవుల తరలింపు.. వాహనం స్వాధీనం

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సెప్టెంబర్ 2

పశువుల అక్రమ రవాణాపై సిర్పూర్(టి) పోలీసులు నిఘా ముమ్మరం చేశారు. ఎస్ఐ సాగర్ పర్యవేక్షణలో పోలీసు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రధాన రహదారులు, కీలక కూడళ్ల వద్ద వాహన తనిఖీలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా వెంకట్రావుపేట్ ఎక్స్‌రోడ్డు వద్ద ఆగస్టు 31న నిర్వహించిన తనిఖీల్లో నాలుగు ఆవులను అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులు పట్టుబడ్డారు. నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించింది.

**తనిఖీల్లో బయటపడిన వ్యవహారం**

వెంకట్రావుపేట్ ఎక్స్‌రోడ్డు వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో ఏపీ 37 బీఎం 8844 నంబరు గల మహీంద్రా ఎక్స్ వైఎల్ఓ ఈ4 వాహనం వచ్చింది. వాహనాన్ని ఆపిన పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అందులో నాలుగు ఆవులను తరలిస్తున్నట్లు గుర్తించారు. వాహనంలో ఆవులను ఇరుకైన స్థితిలో ఉంచినట్లు గుర్తించిన పోలీసులు మరింత పరిశీలించారు. సరైన ఆహారం, తాగునీరు అందించకుండా వాటిని తరలిస్తున్నట్లు గుర్తించారు. దీంతో వాహనాన్ని అదుపులోకి తీసుకుని, అందులో ఉన్న నాలుగు ఆవులను స్వాధీనం చేసుకున్నారు.

**ఆవులకు సౌకర్యాలు లేకుండా రవాణా**

పశువులను తరలించే సమయంలో వాటి సంరక్షణకు అవసరమైన సౌకర్యాలు కల్పించాల్సి ఉంటుంది. అయితే ఈ ఘటనలో ఆవులను ఇరుకైన స్థితిలో ఉంచి తరలిస్తున్నట్లు పోలీసుల తనిఖీల్లో గుర్తించారు. దీంతో సంబంధిత వ్యక్తులను అదుపులోకి తీసుకుని వివరాలు సేకరించారు. అక్రమ తరలింపునకు ఉపయోగించిన మహీంద్రా ఎక్స్ వైఎల్ఓ ఈ4 వాహనం ఏపీ 37 బీఎం 8844ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నాలుగు ఆవులను కూడా తమ ఆధీనంలోకి తీసుకున్నారు.

**ముగ్గురు అరెస్ట్**

ఈ వ్యవహారానికి సంబంధించి మహమ్మద్ కైఫ్ (ఏ1), అబ్దుల్ కరీం ఖురేషి (ఏ2), ఖాజా యాకూబుద్దీన్ (ఏ3)లను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పశువులను ఎక్కడి నుంచి తరలిస్తున్నారు.. ఎక్కడికి తీసుకెళ్తున్నారు.. తరలింపునకు సంబంధించిన ఇతర వివరాలపై పోలీసులు విచారణ చేపట్టారు. పట్టుబడిన నిందితుల నుంచి అవసరమైన వివరాలను సేకరించిన అనంతరం వారిని న్యాయస్థానంలో హాజరుపరిచారు.

**కోర్టు రిమాండ్**

పోలీసులు హాజరుపరిచిన ముగ్గురు నిందితులకు న్యాయస్థానం రిమాండ్ విధించింది. దీంతో వారిని రిమాండ్‌కు తరలించారు. స్వాధీనం చేసుకున్న నాలుగు ఆవులను నిబంధనల ప్రకారం సంరక్షణకు అప్పగించే చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

**పర్యవేక్షణలో పటిష్ఠ తనిఖీలు**

సిర్పూర్(టి) పోలీస్‌స్టేషన్ పరిధిలో అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ఎస్ఐ సాగర్ పర్యవేక్షణలో తనిఖీలను పటిష్ఠం చేశారు. ముఖ్యంగా ప్రధాన రహదారులపై ప్రయాణించే వాహనాలను పరిశీలించడంతో పాటు అనుమానాస్పదంగా కనిపించే వాహనాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. వాహన తనిఖీల సమయంలో అనుమానం వచ్చిన సందర్భాల్లో పూర్తిస్థాయిలో పరిశీలించి నిబంధనల ఉల్లంఘనలు ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. దీంతో అక్రమ రవాణాకు పాల్పడే వారిపై నిరంతర నిఘా కొనసాగుతోంది.

**అక్రమ రవాణాను ఉపేక్షించం**

పశువులను నిబంధనలకు విరుద్ధంగా తరలించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఎస్ఐ సాగర్ తెలిపారు. పశువులను ఇరుకైన పరిస్థితుల్లో ఉంచడం, సరైన ఆహారం, నీరు లేకుండా రవాణా చేయడం వంటి నిబంధనల ఉల్లంఘనలపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పోలీసుల తనిఖీలను తప్పించుకునేలా అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కూడా నిఘా కొనసాగుతుందని తెలిపారు. పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రధాన మార్గాల్లో తనిఖీలను నిరంతరం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

**ప్రజల సహకారం అవసరం**

పశువుల అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్ఐ సాగర్ సూచించారు. ప్రజల నుంచి అందే సమాచారంతో అక్రమ రవాణాను మరింత సమర్థంగా అడ్డుకోవచ్చని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.

**తదుపరి దర్యాప్తు**

వెంకట్రావుపేట్ ఎక్స్‌రోడ్డు వద్ద నాలుగు ఆవులు



పట్టుబడిన ఘటనపై పోలీసులు తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. నిందితుల కదలికలు, పశువుల తరలింపు వెనుక ఉన్న పూర్తి వివరాలను సేకరించే పనిలో పోలీసులు ఉన్నారు. కేసుకు సంబంధించిన తదుపరి చర్యలు దర్యాప్తు ఆధారంగా ఉంటాయని ఎస్ఐ సాగర్ తెలిపారు.

## క్లారిటీ లేని కడియం: పెరుమాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న

హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్

తెలంగాణ రాష్ట్రంలో పేదలకు ఇచ్చే రేషన్ బియ్యం ఒకరికి 6 కిలోలల్లో కేంద్రంలోని నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం ఐదు కిలోలు ఇస్తుంది కేవలం ఒక కిలో మాత్రమే రాష్ట్రశీ లోని రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం ఇస్తుంది కాబట్టి రాష్ట్రంలోని రేషన్ షాపుల ముందు భారత ప్రధాని గౌరవ శ్రీ నరేంద్ర మోడీ గారి ఫోటో కూడా పెట్టాలి. అదేవిధంగా గ్రామాల అభివృద్ధి జరగడానికి మరియు గ్రామ పంచాయితీ సిబ్బందికి కూడా కేవలం కేంద్రంలోని నరేంద్ర మోడీ గారి ప్రభుత్వమే నిధులు ఇస్తున్నది,కానీ ఒక్క పైసా కూడా రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం ఇవ్వడం లేదు కాబట్టి గ్రామపంచాయతీ కార్యాలయాలల్లో భారత ప్రధాని గౌరవ శ్రీ నరేంద్ర మోడీ గారి ఫోటో కూడా పెట్టాలి. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కొరకు కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం నిధులు ఇస్తున్నది కాబట్టి తప్పకుండా రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలల్లో భారత ప్రధాని గౌరవ శ్రీ నరేంద్ర మోడీ గారి ఫోటో కూడా పెట్టాలని ప్రభుత్వ అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని బిబిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, బిజెపి ఎమ్మెల్యే కంటెస్టెడ్, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు స్టేషన్ఘన్పూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న) అన్నారు. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలోని రఘునాథపల్లి మండలంలో ఏర్పాటుచేసిన రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు అర్థం లేని అసత్యపు మాటలు మాట్లాడి నారు అని పెరుమాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న) గారు అన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలలో సన్నబియ్యం ఇస్తేనే రేషన్ స్మార్ట్ కార్డుల పైన నరేంద్ర మోడీ ఫోటో పెడతామని అనడం సమంజసం కాదని ఎందుకంటే భారత దేశంలోని రాష్ట్రాల్లో వారి వారి ప్రాంతాలను బట్టి ప్రధాన ఆహారంగా కొంతమంది దొడ్డు బియ్యం,కొంతమంది గోధుమ రొట్టెలు, కొంతమంది ఇతర ప్రధాన ఆహార పదార్థాలను తీసుకుంటూ జీవిస్తున్నారు కేవలం సన్న బియ్యం మాత్రమే ఆహారంగా తీసుకోరని ఇది కడియం శ్రీహరి గారు అర్థం చేసుకోవాలని పెరుమాండ్ల వెంకటేశ్వర్లు గారు అన్నారు. గత ప్రభుత్వశీ రేషన్ దొడ్డు బియ్యం ఇచ్చేదని అవి ముక్కు పట్టి పురుగులు పట్టి సరిగా ఉడకకుండా రుచి లేకుండా ఉండే బియ్యాన్ని రేషన్ లబ్ధి దారులు అమ్ముకునేవారని కడియం శ్రీహరి గారు అన్నారు కానీ గత ప్రభుత్వంలో కడియం శ్రీహరి గారు ఉపముఖ్యమంత్రి పదవి చేసినప్పుడు గుర్తుకు రాలేదా అని వెంకటేశ్వర్లు గారు గుర్తు చేశారు.అదే విధంగా రేషన్ కార్డులు పురుషుల పేరు మీద నుండి మహిళల పేరు మీద కాంగ్రెస్ ప్రభుత్వమే మారుస్తుంది అనడం హాస్యాస్పదం ఎందుకంటే ఏనాటి నుండో మహిళల పేరు మీదనే రేషన్ కార్డులు ఉన్నాయనే సంగతి కడియం శ్రీహరి గారికి తెలియదా అని పెరుమాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న)



గారు ప్రశ్నించారు. కడియం శ్రీహరి గారు వారి కుమార్తె కడియం కావ్య యంపీ గారు కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తెచ్చుకొని అభివృద్ధి కార్య క్రమాలు చేసుకోవ డానికి ప్రయత్నం చేస్తూ కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించడానికి ఏమాత్రం నైతిక హక్కు లేదని పెరుమాండ్ల వెంకటేశ్వర్లు(వెంకన్న) గారు హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీని నమ్మితే ఆగం అవుతాం కెసిఆర్ మాట నిజమైంది

**ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన రేవంత్ రెడ్డికి పాలించే నైతికత లేదు**

**వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ పాలన రావడం తథ్యం-మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**






**హైదరాబాద్ ఎస్టేట్ లక్ష్మీ నారాయణ వనపర్తి జిల్లా ప్రతినిధి**

కాంగ్రెస్ వంద రోజుల పరిపాలన వైఫల్యం పై మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమరభేరి మోగించారు. రాజు చౌరస్తాలో జరిగిన నిరసన సభలో నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్ముతే ఆగం అవుతామని చెప్పిన కేసీఆర్ మాట నేను నిజమైంది. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పాలించే నైతికత లేదన్నారు, వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ సంక్షేమ పాలన మళ్లీ రావడం తథ్యం అన్ని సభిక్షంగా పాలన సాగడం ఖాయమని ప్రజలు ఎవరు అధైర్య పడవద్దు అని తమకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. సమరభేరికి తరలివచ్చిన మహిళలను చూస్తుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దినాలు దగ్గర పడ్డాయని ధీమా వ్యక్తం చేశారు. వందరోజుల్లో ఆరోగ్యానికి అమలు చేస్తానని చెప్పి వెయ్యి రోజులైనా వాటిని ఇంకా అమలు చేయలేదని తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి మోసం చేశారని నిరంజన్ రెడ్డి అన్నారు. అంతేగాకుండా 420 హామీలు, 11 డిక్లరేషన్లు అని హామీ ఇచ్చి మోసం చేసిన రేవంత్ రెడ్డి బాగోతని కళ్ళకు కట్టినట్టు 420 ఫీట్ల ఫ్లెక్సీ ప్రదర్శనలో చూపించమని చెప్పారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఆయన ఆశయాలతోనే రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమ పాలన

హైదరాబాద్ ఎస్టేట్ 02సెప్టెంబర్

వైఎస్సార్ భౌతికంగా మన మధ్య లేకపోయినా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడని, పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళలు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోతాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్లు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా వైఎస్సార్ కోట్లాది మంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని పేర్కొన్నారు. అధికారం అనేది ప్రజలకు సేవ చేయడానికి మాత్రమేనని తన పాలన ద్వారా నిరూపించిన నాయకుడు వైఎస్సార్ అని అన్నారు. వైఎస్సార్ ప్రజా సంక్షేమ పాలన, పేదల పట్ల ఆయనకున్న నిబద్ధత, రైతుల పట్ల ఆయన చూపిన చిత్తశుద్ధి నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకమని తెలిపారు. వైఎస్సార్ ఆశయాలు, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకుని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు అండగా రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, విద్యార్థులు, యువతకు వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వంగా ముందుకు సాగుతోందని తెలిపారు. వైఎస్సార్ చూపిన ప్రజా సంక్షేమ మార్గంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, పేదల జీవితాల్లో మార్పు తీసుకురావడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వారు పేర్కొన్నారు. వైఎస్సార్ ని కేవలం వర్ధంతి రోజున స్మరించుకోవడం కాకుండా, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి ప్రజల పక్షాన నిలబడటమే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు పల్లె రాజు, కౌన్సిలర్లు దాముక శిరీష, భీమ మల్లేష్, కూతురు ప్రభాకర్, గుర్రం శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు కాసర్ల ప్రకాష్, మాజీ కౌన్సిలర్ పనాస రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శులు గోపు రాజం, ఏల్పుల సత్యనారాయణ, మేకల సురేందర్, ఎర్రబెల్లి రాజేష్, కార్యదర్శులు పైడాకుల శ్రీనివాస్, కూనారపు శివ, మహిళా నాయకులు దీప , అనూష, లక్ష్మీ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.



## మానసిక దివ్యాంగుల సంక్షేమానికి అందరి సహకారం అవసరం



హనుమకొండ, సెప్టెంబర్ 02:

మానసిక దివ్యాంగుల పట్ల సమాజం మరింత బాధ్యతతో వ్యవహరించాలని, వారికి ప్రేమ, ఆదరణ అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కందుకూరి పూజ పేర్కొన్నారు. బుధవారం కాశీబుగ్గలోని మిషనరీస్ ఆఫ్ చారిటీని వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కందుకూరి పూజ సందర్శించారు. అక్కడ ఆశ్రయం పొందుతున్న మానసిక దివ్యాంగులను కలిసి వారి ఆరోగ్యం, సంక్షేమంపై ఆరా తీశారు. అనంతరం వారికి పండ్లను పంపిణీ చేసి ఆప్యాయంగా పలకరించారు. మిషనరీస్ ఆఫ్ చారిటీ సంస్థ దివ్యాంగుల కోసం అందిస్తున్న సేవలు అత్యంత ప్రశంసనీయమని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా అక్కడి సిస్టర్స్ ఎంతో సహనం, ప్రేమ, అంకితభావంతో సేవలందించడం అభినందనీయమని అన్నారు. దివ్యాంగులతో కొంత సమయం గడపడం తనకు సంతోషాన్ని కలిగించిందని, వారి జీవితాల్లో ఆరోగ్యం, ఆనందం, ప్రశాంతత నిండాలని ఆకాంక్షించారు. సేవా మార్గంలో నడుస్తున్న ప్రతి ఒక్కరికీ దేవుని ఆశీస్సులు లభించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. శ్రీనివాసరావు, సిస్టర్ ఎల్వీ, మిషనరీస్ ఆఫ్ చారిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# శిరీషా కుటుంబానికి కేటీఆర్ భరోసా

## -అసెంబ్లీలో ఘటనను ప్రస్తావిస్తా.. -న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని హామీ

ముల్కలపల్లి, సెప్టెంబర్ 2 హైదరాబాద్ ఎస్టేట్:
ఇటీవల దారుణ ఘటనలో మృతిచెందిన ఊకే శిరీషా కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు ఫోన్లో పరామర్శించారు. శిరీషా తల్లి రామలక్ష్మి, సోదరుడు శివరాంలతో మాట్లాడి ఓదార్చారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఘటనను శాసనసభలో ప్రస్తావించి న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కేటీఆర్ సూచనల మేరకు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు బుధవారం ముల్కలపల్లి మండలం చౌటిగూడెంలోని శిరీషా ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీ రవిచంద్ర ఫోన్లో కేటీఆర్‌ను కుటుంబ సభ్యులతో మాట్లాడించారు. తమకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు కోరగా.. న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని కేటీఆర్ హామీ ఇచ్చారు. అనంతరం శిరీషా తల్లి రామలక్ష్మికి ఎంపీ రవిచంద్ర రూ.50 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఉప్పల వెంకటరమణ, కాపు సీతామహాలక్ష్మి, సింధు తపస్వి,



ఉపాధ్యాయుల సూర్యప్రకాశరావు, మోరంపూడి అప్పారావు, పుష్పాల చందర్‌రావు, మేకల వెంకటేశ్వరరావు, కొండవీటి రాజారావు, మేకల రాజేష్, సర్పంచ్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు

## -రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు.. -కాళేశ్వరంతో సెంటిమెంట్ రాజకీయాలు మానుకోవాలి

## -పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: -ఎమ్మెల్యే రేవూరి

హనుమకొండ, సెప్టెంబర్ 2 హైదరాబాద్ ఎస్టేట్:
బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని, మాయమాటలతో అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి విమర్శించారు. గత ప్రభుత్వ వైఫల్యాలను మరిచి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదన్నారు. బుధవారం హనుమకొండలోని డీసీసీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, హనుమకొండ, వరంగల్ జిల్లాల కాంగ్రెస్ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామిరెడ్డి, ఎండీ ఆయూబ్‌లతో కలిసి రేవూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ప్రశ్నించే గొంతులను అణచివేశారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో సెంటిమెంట్ రాజకీయాలు చేయడం మానుకోవాలని సూచించారు. దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య వంటి హామీలను గత ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. ఖమ్మం రైతులకు బేడీలు వేసిన చరిత్ర బీఆర్ఎస్ పాలనదేనని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని రేవూరి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత




విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రజలు బీఆర్ఎస్ పాలనను తిరస్కరించి కాంగ్రెస్‌కు అవకాశం కల్పించారని అన్నారు

# వాహన తనిఖీల్లో ఇద్దరు దొంగలు పట్టివేత

## - సిమెంట్ పరిశ్రమలో చోరీతోపాటు రెండు చోట్ల బైక్‌ల దొంగతనాలు..

## - రెండు వాహనాలు, నగదు స్వాధీనం

గీసుకొండ, సెప్టెంబర్ 2 హైదరాబాద్ ఎస్టేట్:
వాహన తనిఖీల్లో ఇద్దరు నిందితులు పట్టుబడటంతో పలు దొంగతనాల కేసులు వెలుగులోకి వచ్చాయి. సిమెంట్ బ్రిక్స్ పరిశ్రమలో నగదు చోరీతోపాటు మిల్స్ కాలనీ, దుగ్గొండి పోలీస్‌స్టేషన్ పరిధుల్లో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైందని గీసుకొండ పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి రెండు ద్విచక్ర వాహనాలు, రూ.1,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. కాశిబుగ్గకు చెందిన సముద్రాల సురేష్ మచ్చాపూర్ శివారులో సిమెంట్ బ్రిక్స్ పరిశ్రమ నిర్వహిస్తున్నారు. ఆగస్టు 29న రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పరిశ్రమలోని ఓ గది తాళం పగులగొట్టి సెల్ఫ్‌లో ఉంచిన రూ.10 వేల నగదును అపహరించారు. దీనిపై సురేష్ ఫిర్యాదు చేయడంతో గీసుకొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా బుధవారం ఊకల్ క్రాస్‌రోడ్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సమయంలో అనుమానాస్పదంగా కనిపించిన శంభునిపేటకు చెందిన మహమ్మద్



సమీర్ (18), గిరిప్రసాద్‌నగర్‌కు చెందిన మహమ్మద్ అజీమ్ (19)ను అదుపులోకి తీసుకుని విచారించారు. సిమెంట్ బ్రిక్స్ పరిశ్రమలో చోరీకి పాల్పడినట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. అలాగే మిల్స్ కాలనీ, దుగ్గొండి పోలీస్‌స్టేషన్ పరిధుల్లో ద్విచక్ర వాహనాలు చోరీ చేసినట్లు నిందితులు వెల్లడించినట్లు పేర్కొన్నారు. వారి నుంచి హోండా షైన్ (టీఎస్03-ఈఎల్-8461), హోండా యాక్టివా (టీఎస్03-ఈఏ-4537) ద్విచక్ర వాహనాలతోపాటు రూ.1,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరినీ న్యాయస్థానంలో హాజరుపరచగా న్యాయస్థానం ఉత్తర్వుల మేరకు రిమాండ్‌కు తరలించినట్లు సీఐ డి. విశ్వేశ్వర్ తెలిపారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

## - ధర్మారం ఉపకేంద్రం, గీసుకొండ పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

గీసుకొండ, సెప్టెంబర్ 2 హైదరాబాద్ ఎస్టేట్:
సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి బొమ్మన రాజిరెడ్డి సూచించారు. గీసుకొండ మండలంలోని ధర్మారం ఆరోగ్య ఉపకేంద్రం, గీసుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధర్మారం ఉపకేంద్రంలో నిర్వహిస్తున్న టీకాల కార్యక్రమాన్ని పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడారు. సిబ్బంది నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేసి వాటిని సక్రమంగా నిర్వహించాలని, విధుల్లో సమయపాలన పాటించాలని సూచించారు. అనంతరం గీసుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి హాజరు పట్టిక, రికార్డులు, టీకాల నిల్వకు సంబంధించిన కోల్డ్‌చైన్ వ్యవస్థను పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్న నేపథ్యంలో అన్ని ఆరోగ్య ఉపకేంద్రాల పరిధిలో విస్తృతంగా వైద్య శిబిరాలు నిర్వహించాలని వైద్యాధికారి శ్రీమతి శౌర్య శరణ్యకు ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను శతశాతం సాధించేందుకు సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.




# కుట్టు మిషన్లలో మేరు కులస్తులకు 50 శాతం కేటాయించాలి

## - మాజీ మంత్రి హరీశ్‌రావుకు మేరు సంఘం రాష్ట్ర నాయకుల వినతి

రామగుండం, సెప్టెంబర్ 2 హైదరాబాద్ ఎస్టేట్:
కుట్టు మిషన్ పథకంలో మేరు కులస్తులకు 50 శాతం కుట్టు మిషన్లు కేటాయించి, తమకు ప్రత్యేక ప్రాధాన్యం కల్పించాలని మేరు సంఘం రాష్ట్ర నాయకులు కోరారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర నాయకుడు గంగాపురం కృష్ణ (కరాటే) ఆధ్వర్యంలో మాజీ మంత్రి హరీశ్‌రావును కలిసి వినతిపత్రం అందజేశారు. మేరు కులస్తులు సంప్రదాయంగా కుట్టు వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని, రెడీమేడ్ దుస్తుల విక్రయాలు పెరగడంతో వారి ఉపాధికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని కృష్ణ తెలిపారు. కుట్టు మిషన్ పథకంలో తమ కులానికి చెందిన మహిళలకు, ముఖ్యంగా



సంఘం ద్వారా శిక్షణ పొందిన వారికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఈ అంశాన్ని అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని హరీశ్‌రావును కోరినట్లు తెలిపారు. మేరు కులస్తుల డిమాండ్‌ను పరిశీలించి తగిన ప్రాధాన్యం కల్పిస్తామని హరీశ్‌రావు హామీ ఇచ్చినట్లు కృష్ణ పేర్కొన్నారు. కార్యక్రమంలో రామగిరి నాగేశ్వర్, పొడిశెట్టి శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, జర్నలిస్టు గూడూరు లవన్‌కుమార్, పెండ్యాల కిషన్, రేణికుంట్ల శ్రీనివాస్, కాటారం నవీన్, రామగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తారాలపల్లి జడ్పీహెచ్ఎస్‌లో డిజిటల్ విద్యకు కొత్త వేదిక

## - కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం.. ల్యాప్‌టాప్‌ల అందజేత

## - ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి



మడికొండ, సెప్టెంబర్ 2 హైదరాబాద్ ఎస్టేట్:
ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆధునిక సాంకేతిక విద్యను మరింత చేరువ చేసేందుకు తారాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ అందుబాటులోకి వచ్చింది. బాలవికాస స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో ల్యాప్‌టాప్‌లు సమకూరగా, 45వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కర్ర హరీష్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ సదుపాయం ఏర్పాటు చేశారు. బుధవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి ల్యాబ్‌ను ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాల స్థాయిలోనే కంప్యూటర్ పరిజ్ఞానం, డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు ల్యాబ్ ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఆధునిక సాంకేతిక విద్యను అందించేందుకు బాలవికాస సంస్థ, స్థానిక నాయకులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పాఠశాలకు ల్యాప్‌టాప్‌లు అందుబాటులోకి రావడంతో విద్యార్థులకు కంప్యూటర్ విద్యపై ప్రాయోగిక అవగాహన పెంపొందించుకునే అవకాశం కలిగిందని ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో బాలవికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింగారెడ్డి శౌరిరెడ్డి, 45వ డివిజన్ అధ్యక్షుడు కర్ర హరీష్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బాలవికాస ప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

## - 17వ వర్ధంతి సందర్భంగా డీసీసీ కార్యాలయంలో ఘన నివాళులు



హనుమకొండ, సెప్టెంబర్ 2 హైదరాబాద్ ఎస్టేట్:
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి ప్రజాసేవ, సంక్షేమ పాలనను కాంగ్రెస్ నాయకులు స్మరించుకున్నారు. ఆయన 17వ వర్ధంతిని పురస్కరించుకుని హనుమకొండలోని డీసీసీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నివాళులర్పించారు. డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు పేదలు, రైతులు, బలహీన వర్గాల సంక్షేమానికి ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు. ప్రజల సంక్షేమాన్ని పాలనకు కేంద్రబిందువుగా చేసుకుని పనిచేసిన వైఎస్సార్ సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్‌గౌడ్, భత్తిని శ్రీనివాస్‌రావు, వరంగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి ప్రియాంక, ఐవైసీ జాతీయ కార్యదర్శి గొట్టిముక్కుల సాగరిక, డీసీసీ మీడియా కమిటీ చైర్మన్ మార్క విజయ్‌కుమార్‌గౌడ్‌తో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్పొరేషన్ల చైర్మన్లు, పీసీసీ, డీసీసీ కమిటీ సభ్యులు, మండల, పట్టణ, డివిజన్ కాంగ్రెస్ కమిటీల నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అరెస్టులతో పోరాటాలను అడ్డుకోలేరు

## -వినయ్ భాస్కర్-- వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన వైఫల్యాలపై బీఆర్ఎస్ నిరసన

## - ఆదాలత్ సర్కిల్‌లో వినయ్ భాస్కర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు

హనుమకొండ, సెప్టెంబర్ 02 హైదరాబాద్ ఎస్టేట్: కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో వైఫల్యాలను ప్రజల ముందుంచేందుకు చేపట్టిన నిరసనను అరెస్టులతో అడ్డుకోలేరని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ముందస్తు అనుమతి తీసుకున్న కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకుని తనను అదుపులోకి తీసుకున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమం మంగళవారం హనుమకొండలో ఉద్రిక్తతకు దారితీసింది. ఆదాలత్ సర్కిల్‌లో నిరసనకు సిద్ధమైన వినయ్ భాస్కర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని సుబేదారి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. అయితే అరెస్టుల అనంతరం కూడా పార్టీ నాయకులు, కార్యకర్తలు వెనక్కి తగ్గకుండా సుబేదారి జంక్షన్‌లో నిరసన కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఆరు గ్యారంటీలను నిర్దిష్ట గడువులో అమలు చేస్తామని హామీ ఇచ్చి, వెయ్యి రోజులు గడిచినా వాటి అమలులో ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఫలితాలు సాధించలేదని ఆరోపించారు. వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి కనిపించడం లేదని, అనేక వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయని విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ ప్రజల పక్షాన ప్రశ్నిస్తూనే ఉంటుందని తెలిపారు. పాలనలోని లోపాలపై 'ఛార్జిషీట్'ను ప్రజల ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను అభివృద్ధి పథంలో నిలిపిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రగతి వెనుకబడిందని వినయ్ భాస్కర్ ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చే ప్రతి కార్యక్రమాన్ని వరంగల్ పశ్చిమ



నియోజకవర్గంలో నిర్వహిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. కాగా, వినయ్ భాస్కర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం అందడంతో ఆయనకు సంఘీభావం తెలిపేందుకు మాజీ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ సుబేదారి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. నిరసన సందర్భంగా ఏర్పాటు చేసిన ప్లకార్డులు, ప్రచార సామగ్రిని తొలగించే క్రమంలో పోలీసులు వ్యవహరించిన తీరుపై బీఆర్ఎస్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి.. సంరక్షిద్దాం

## - జన్మదినాన్ని పచ్చదనానికి అంకితం చేసిన వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జంగా గోపాల్‌రెడ్డి

వరంగల్, సెప్టెంబర్ 02 హైదరాబాద్ ఎస్టేట్: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని సైకిల్ వాకర్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా--303 అధ్యక్షుడు జంగా గోపాల్‌రెడ్డి అన్నారు. తన జన్మదినాన్ని పురస్కరించుకుని సైకిల్ వాకర్స్ అసోసియేషన్, యోగా బృందం సంయుక్త ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జంగా గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పచ్చని పర్యావరణం, కాలుష్య రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి పెంచినప్పుడే పర్యావరణ పరిరక్షణ లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ జన్మదినం వంటి ప్రత్యేక సందర్భాలను మొక్కలు నాటేందుకు వినియోగించుకోవాలని సూచించారు. భావితరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించడం మనందరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. తన జన్మదిన సందర్భంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన సైకిల్ వాకర్స్ అసోసియేషన్, యోగా బృందం సభ్యులు, మిత్రులకు జంగా గోపాల్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్



కార్యదర్శి పులివెందుల అనంత్‌కుమార్, కోశాధికారి పెల్లి రమేష్, రాపర్తి లక్ష్మయ్య, రవి, యోగా సభ్యులు రామక శ్రీనివాస్, నరహరి, చందర్, చమన్, రాజయ్య, ఉపేందర్, భగవతి, రజిని, మాలతి, అఖిల, తిరుమలతో పాటు వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

# స్కీమ్ వర్కర్లకు ఇచ్చిన ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి.

దీ=ఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ లో వినతిపత్రం-1000 రోజుల పాలన గడిచిన కార్మికుల పట్ల మొండి చేయి చూపెట్టుతున్నా రాష్ట్ర ప్రభుత్వం -BRTU జిల్లా అధ్యక్షుడు నాయిని రవి

హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులు పూర్తయినప్పటికీ ఎన్నికల మేనిఫెస్టోలో స్కీమ్ వర్కర్లకు ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదని

దీ=ఖ జిల్లా అధ్యక్షుడు నాయిని రవి విమర్శించారు. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించి, ఎన్నికల సమయంలో ప్రకటించిన రూ.18,000 వేతన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌టీయూ హనంకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌లో =ఖూ గారికి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా నాయిని రవి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకుండా కార్మికులను నిరాశపరుస్తోందని అన్నారు. అంగన్‌వాడీ టీచర్లుడ హెల్పర్లు పదవీ విరమణ పొందినప్పటికీ వారికి రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్లు ఇప్పటికీ అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశా వర్కర్లతో జాబ్ చార్ట్‌లో లేని పనులు చేయించుకుంటూ, తగిన పారితోషికం లేకుండా లక్ష్యాల పేరుతో అదనపు భారం మోపుతున్నారని విమర్శించారు.

ఫీల్డ్ అసిస్టెంట్లకు రెండు నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, అధికారంలోకి వస్తే రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మూడు కేటగిరీలుగా ఉన్న వేతన విధానాన్ని రద్దు చేసి ఒకే కేటగిరిలో వేతనాలు చెల్లించాలని కోరారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

మధ్యాహ్న భోజన వంట కార్మికులు అప్పులు చేసి విద్యార్థులకు భోజనం అందిస్తున్నప్పటికీ బిల్లులు సకాలంలో విడుదల కాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మరోవైపు అక్షయపాత్ర వంటి ప్రైవేట్ సంస్థలకు మధ్యాహ్న భోజన బాధ్యతలు అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇది వేలాది మంది కార్మికుల ఉపాధికి ముప్పుగా మారుతుందని అన్నారు. దూర ప్రాంత పాఠశాలలకు కేంద్రంగా వండిన భోజనాన్ని సరఫరా చేయడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన, తాజా ఆహారం అందే పరిస్థితి ఉండదని పేర్కొన్నారు.



రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్కీమ్ వర్కర్ల సమస్యలపై సానుకూలంగా స్పందించి ఎన్నికల హామీలను అమలు చేయాలని, లేనిపక్షంలో భవిష్యత్తులో మరింత ఉధృతంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్‌టీయూ వరంగల్ జిల్లా ఇన్‌చార్జి గొనె యువరాజ్ , అంగన్‌వాడీ జిల్లా నాయకురాలు బి. శిరీష, ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బండారి మంజుల, జిల్లా అధ్యక్షురాలు కలువాల లలిత, ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ జిల్లా నాయకుడు వేల్పుల రాజు, మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా నాయకురాలు గండు శ్రీదేవి, నాయకులు సంధ్య, రమ, సువర్ణ, రిపిక, సుజాత, లక్ష్మి, శారద, సునీత, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.



# కెయూ భద్రతా ఏజెన్సీ తెలంగాణకే ఇవ్వాలి

## - ఇతర ప్రాంతాల ఏజెన్సీలకు అప్పగించొద్దంటూ విద్యార్థి సంఘాల నిరసన

## - వైస్ ఛాన్సలర్ చాంబర్‌లో ఆందోళన.. సానుకూల స్పందన

హనుమకొండ, సెప్టెంబర్ 2 హైదరాబాద్ ఎస్టేట్:

కాకతీయ విశ్వవిద్యాలయం భద్రతా సేవల నిర్వహణకు ఏజెన్సీ ఎంపికలో తెలంగాణ ప్రాంతానికి చెందిన అర్హతగల సంస్థలకే ప్రాధాన్యం ఇవ్వాలని వివిధ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఇతర ప్రాంతాలకు చెందిన ఏజెన్సీలకు భద్రతా బాధ్యతలు అప్పగించవద్దంటూ బుధవారం వైస్ ఛాన్సలర్ చాంబర్‌లో నిరసన తెలిపారు. విశ్వవిద్యాలయంలో భద్రతా సేవల నిర్వహణకు ఏజెన్సీ ఎంపిక ప్రక్రియపై విద్యార్థి సంఘాల నాయకులు వైస్ ఛాన్సలర్ దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణకు చెందిన అర్హతగల ఏజెన్సీలకు అవకాశం కల్పించడం ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ విషయంలో స్థానిక సంస్థలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. విద్యార్థి సంఘాల నిరసన, డిమాండ్‌పై వైస్ ఛాన్సలర్ సానుకూలంగా స్పందించారని నాయకులు తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయ భద్రతా సేవల ఏజెన్సీ ఎంపికలో తెలంగాణ ప్రాంతానికి చెందిన వారికి ప్రాధాన్యం ఇస్తామని ఆయన స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు. ఇతర ప్రాంతానికి చెందిన ఏజెన్సీకి భద్రతా బాధ్యతలు అప్పగిస్తే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమిస్తామని నాయకులు హెచ్చరించారు. అవసరమైతే విశ్వవిద్యాలయ బంద్‌కు కూడా పిలుపునిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్, మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ కాకతీయ విశ్వవిద్యాలయం అధ్యక్షుడు కుమ్మరి శ్రీనాథ్ మాదిగ, స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఎల్తూరి సాయికుమార్ స్వేరో, నాయకులు ఉప్పుల శివ, చెట్టుపల్లి శివకుమార్, గుండా వంశీ, వివేక్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# 22ఏ లో చేర్చిన రైతు భూములను తక్షణమే తొలగించాలి:

## -మహాధర్నాలో బీజేపీ నేతల డిమాండ్




మెదక్,సెప్టెంబ02 (హైద్రాబాద్ ఎస్టేట్): రాష్ట్ర ప్రభుత్వం 22ఏ లో చేర్చిన రైతు భూములను తక్షణమే తొలగించాలనీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు.బుధవారం రోజు మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజక వర్గ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ)మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్,చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ఏవైతే పొరపాటు చేసి 22 ఏ లో రైతుల భూములను చేర్చిందో వాటిని తక్షణమే తొలగించాలనీ,దీనితో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజు ఆధ్వర్యంలో పాపన్నపేట మండలం నుండి 60 మంది బిజెపి నాయకులు,కార్యకర్తలు తరలి వెళ్లినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బీకొండ రాములునేత,కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రన్న,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు సిద్ధిరాములు, నార్సింగ్ ఉపసర్పంచ్ శ్రీరామ్ నరేష్,సీనియర్ నాయకులు దుర్గయ్య, డా.రాజేందర్,బుల్లెట్ యేసు,మాజీ జనరల్ సెక్రెటరీ దుర్గాప్రసాద్, శంకర్ గౌడ్,నామపూర్ వార్డ్ మెంబర్ కుమార్, పాపన్నపేట సుంకరి కిష్టయ్య, కనకంటి విట్టల్ ,దుర్గయ్య,గోపాల్, రామచందర్, వెంకట్,మల్లేశం,నాగరాజ్ తదితరులు వెళ్లిన వారిలో ఉన్నారు.

# ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీలు.. వైద్య సేవలపై డీఎంహెచ్ఓ ఆరా

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి సెప్టెంబర్ 2:-

రంగారెడ్డి జిల్లా: ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు అందుతున్న వైద్య సేవల నాణ్యతను పరిశీలించేందుకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ స్వర్ణ కుమారి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. బుధవారం కొందుర్గ్, చించోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆమె సందర్శించి అక్కడి పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఆసుపత్రులకు వచ్చే రోగులకు అందుతున్న వైద్య సేవలు, రోజువారీగా నమోదవుతున్న రోగుల వివరాలు, వైద్యులు, సిబ్బంది హాజరు, విధుల నిర్వహణ తీరును డీఎంహెచ్ఓ పరిశీలించారు. రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా, మందుల నిల్వలు ఎలా ఉన్నాయి, ల్యాబొరేటరీలో పరీక్షలు సక్రమంగా జరుగుతున్నాయా అనే అంశాలపై సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రసవ సేవల నిర్వహణ, రోగుల రికార్డులు, వివిధ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రిజిస్టర్లను కూడా ఆమె పరిశీలించారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకంతో వచ్చేలా మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని డాక్టర్ స్వర్ణ కుమారి సూచించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అత్యవసర మందులు, అవసరమైన వైద్య సామగ్రి అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విధులకు ఆలస్యం చేయకుండా సమయపాలన పాటించాలని, ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య పథకాలు, ప్రజారోగ్య కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. ఆసుపత్రి పరిసరాలు, చికిత్సా గదులు, ల్యాబొరేటరీ తదితర ప్రాంతాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించి సక్రమంగా నిర్వహించాలని డీఎంహెచ్ఓ స్పష్టం చేశారు

